## సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులు

గుండాల, మార్చి 17 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని శాసన సభ సమావేశాల నుంచి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని వెల్మజాల గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, నాయకులు మూగల శ్రీనివాస్, బబ్బూరి సుధాకర్, పొన్నగాని మహేశ్, బొంగు శ్రీశైలం, కోలుకొండ రాములు, బాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, రంగారెడ్డి, మమత, యాదలక్ష్మి, బాలకొమురయ్య, బాలకృష్ణ, మత్స్యగిరి, లింగస్వామి, దయాకర్, నాగరాజు, బాల మల్లు, అనిల్, రాజు, పాండు, భాస్కర్, సోమన్న, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## పిల్లల పెరుగుదలలో బాలామృతం పాత్ర ఎంతో గొప్పది

- ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీం

ఆలేరు టౌన్ : అంగన్‌వాడీ పిల్లలతో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం

భువనగిరి కలెక్టరేట్, మార్చి 17 : పిల్లల ఎదుగుదలకు బాలామృతం ఎంతగానో తోడ్పడుతుందని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీం అన్నారు. పట్టణంలోని రాయగిరి, మండలంలోని అనంతారం అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించి చిన్నారులకు బాలామృతం ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో వండిన ఆహార పదార్థాలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీడీపీఓలు స్వరాజ్యం, శైలజ, రమ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : పట్టణంలోని బహదూర్‌పేట అంగన్‌వాడీ కేంద్రాన్ని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏఏ ఫహీం ఆర్డీఓ కృష్ణారెడ్డితో కలిసి తనిఖీ చేశారు. హాజరు పట్టిక, బాలామృతం, కోడిగుడ్లు, పోషక పదార్థాలతో పాటు ప్రీ స్కూల్ రిజిష్టర్, లబ్ధిదారుల రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఇష్టపడి చదువాలి : డీఈఓ సత్యనారాయణ

కొలనుపాక జడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవంలో విద్యార్థితో మాట్లాడుతున్న డీఈఓ సత్యనారా యణ

ఆలేరు రూరల్, మార్చి 17 : విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదువాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్ఎస్‌లో సోమవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. 10వ తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించి ప్రభుత్వం అందజేసే ఉచిత సైకిళ్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకునే పుస్తకాలను చదువాలని సూచించారు. అనంతరం పాఠశాలలో పలు అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మి, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుల వేణుగోపాల్, పీఎంసీ కో ఆర్డినేటర్ శ్రీహరిఅయ్యంగార్, ఉపాధ్యాయులు సత్యవతి, లింగేశ్వర్‌రావు, జోసెఫ్, శ్రీధర్, లక్ష్మణ్, సుకన్య పాల్గొన్నారు.

## డీసీపీ అక్షాంశ్‌యాదవ్‌కు శుభాకాంక్షలు

డీసీపీ అక్షాంశ్‌కు పూల మొక్క అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యులు

మోత్కూరు/ భువనగిరి అర్బన్, మార్చి 17 : కొత్తగా వచ్చిన డీసీపీ అక్షాంశ్‌యాదవ్‌ను జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేశ్ సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పరిహారాల అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బర్రె సుదర్శన్, రమేశ్ పాల్గొన్నారు.

## బక్కమల్లయ్యకుంటలో అంగడి పరిశీలన

అంగడిలో వ్యాపారులను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీడీఓ రాములునాయక్

ఆత్మకూరు(ఎం), మార్చి 17 : మండల కేంద్రంలోని బక్కమల్లయ్య కుంటలో ప్రతి సోమవారం నిర్వహించే అంగడి ప్రదేశాన్ని ఎంపీడీఓ రాములునాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగడిలో నీళ్లు లేక మూగజీవాలు ఇబ్బందులు పడుతున్నాయని, సంతలో కనీస సౌకర్యాలు, తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని వ్యాపారులు కోరారు. అంగడిలో నెలకొన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ పద్మావతి, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది కిష్టయ్య, హరిబాబు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri. Jasmeet Singh S/o Trilochan Singh, R/o: Tarnaka, Secunderabad has intend to enter into an Agreement of Sale with Mohmmed Azharuddin Bhalki S/o. Mohammed Sharfuddin, who has the owner, in respect of the property part and parcel of the Open Plot No. 10, in Sy No's. 209/ఆ and 210, admeasuring an extent of 300 Sq. Yds., or Equilent to 250.8 Sq. Mts., situated at Chandupatla (v) & Grampanchayath, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, bounded on North: Plot No. 9, South: Park Area, East: Chandupatla to Mothkur 30' wide Road, West: Plot No's. 11 & 12.

If any person(s) has any right, title, interest or objections in respect of the above property, they may contact the undersigned with relevant documents and objections in writing within a period of 7 days from the date of this publication, and claim if any made thereafter shall not be entertained and my client shall proceed with the Agreement of Sale

**Sd/- D. SHIV KUMAR, Advocate**
H.No. 12-1-735/1, Shantinagar,
North Lallaguda, Sec'Bad-17,
Cell: 96769 21599

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 17 : ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలను సూచించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో 58 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు-34, జిల్లా పంచాయతీ శాఖకు-11, మున్సిపాలిటీకి-3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు-2, సివిల్ సప్లయ్ శాఖకు-2, దేవాదాయ శాఖకు-2, జిల్లా కో ఆపరేటివ్, ఆర్ అండ్ బీ, జిల్లా సంక్షేమ, కార్మిక శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయన్నారు. అనంతరం వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సంక్షేమ, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి భరత్‌చంద్రకు కలెక్టర్ ఆర్థిక సాయం

విద్యార్థి భరత్‌చంద్రతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 17 : పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతుండడంతో కష్టపడి చదువుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థి భరత్‌చంద్రకు కలెక్టర్ హనుమంతరావు సూచించారు. గతంలో తలుపు తట్టే కార్యక్రమంలో భాగంగా మండలంలో పర్యటించిన కలెక్టర్.. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భరత్‌చంద్ర ఇంటికి వెళ్లారు. వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన.. భరత్‌చంద్రకు పదో తరగతి పూర్తయ్యే వరకు ప్రతి నెలా రూ.5వేలు, నిత్యావసర సరుకులు అందిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం భరత్‌చంద్ర ఇంటికి వెళ్లిన కలెక్టర్.. మార్చి నెలకు సంబంధించి 5వేల రూపాయలు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివి ప్రశాంతంగా పరీక్షలు రాయలన్నారు. పది ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలుపడమే లక్ష్యమని తెలిపారు. ఆయన వెంట ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి సుభాశ్ పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో మల్లాపురం వాసి బుచ్చిరెడ్డి సత్తా

బుచ్చిరెడ్డి

యాదగిరిగుట్ట, మార్చి 1 : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో మండలంలోని మల్లాపురం గ్రామ వ్యక్తి గీరెడ్డి బుచ్చిరెడ్డి సత్తాచాటాడు. రాష్ట్ర వ్యాప్తంగా 981 పోస్టులకు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించగా.. బుచ్చిరెడ్డి చార్మినార్ (6వ) జోన్‌లో ఉద్యోగం సాధించాడు. కాగా, బుచ్చిరెడ్డి 2024 డీఎస్సీలో బయలాజికల్ సైన్స్‌లో జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు, గ్రూప్ - 4లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో, గురుకుల టీచర్ పరీక్షల్లో విజయం సాధించాడు. 2019 నుంచి 2022 వరకు ఆలేరు మండలంలోని గుండ్లగూడెం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించాడు. ప్రస్తుతం భువనగిరి మండలం తుక్కాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా వెల్లంకి యువకుడు

తరుణ్

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బలికె తరుణ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. టీజీపీఎస్సీ సోమవారం ప్రకటించిన ఫలితాల్లో తరుణ్ రాష్ట్రస్థాయిలో 32వ ర్యాంకు సాధించి ఐదవ జోన్‌లో ఉద్యోగం సంపాదించాడు. గ్రామానికి చెందిన బలికె నర్సింహ, మహేశ్వరి దంపతుల పెద్ద కుమారుడు తరుణ్ కుటుంబ సభ్యుల సహకారంతో తాను ఉద్యోగం సాధించగలిగానని చెప్పాడు.

## ఆయిల్ రీసైక్లింగ్ పరిశ్రమను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి

బీబీనగర్, మార్చి 17 : ఆయిల్ రీసైక్లింగ్ పరిశ్రమను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలని మహదేవ్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ కోరారు. గ్రామంలో ఎకో నాచురల్ కెమీ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను గ్రామానికి దూరంగా తరలించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ నుంచి విషపూరితమైన గ్యాస్ విడుదల చేస్తున్నారని, దానివల్ల మహదేవ్‌పూర్, జమీలాపేట్, రాయరావుపేట్, నెమరుగోముల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విషపూరిత ఆయిల్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై పంట పొలాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పరిశ్రమను దూర ప్రాంతాలకు తరలించాలని స్థానికులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు పచ్చిమట్ల వంశీగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు ఆకుల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని వినతి

బీబీనగర్ : మండలంలోని చిన్నరావులపల్లిలో నిలిచిపోయిన పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని మాజీ ఎంపీటీసీ గోరుకంటి బాలచందర్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 నెలలుగా నిలిచిపోయిన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.

## 'ఓయూలో నిరసనల నిషేధం హేయం'

మోత్కూరు, మార్చి 17 : అనేక ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యొద్దని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హేయమైన చర్య అని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఓయూ ఉద్యమకారుడు మర్రి అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ అనేక ఉద్యమాలను నిర్మించి ఎందరో నాయకులను తయారు చేసిన ఉస్మానియాకు గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. సీమాంధ్ర తొత్తుగా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రభాకర్ (ఫైల్)

రాజాపేట, మార్చి 17 : ట్రాక్టర్‌ను తప్పించబోయి బైకు అదుపు తప్పి కిందపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని జాల గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. జాల గ్రామానికి చెందిన చెవిటి ప్రభాకర్ (32) ఆదివారం రాత్రి తన బైక్‌పై జాల మైసమ్మ ఆలయం వద్దకు వెళ్లి వస్తుండగా.. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్‌ను తప్పించబోయి అదుపుతప్పి కిందపడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యలో మృతిచెందాడు. ప్రభాకర్ భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

## బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహ

భువనగిరి అర్బన్, మార్చి 17 : బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. పట్టణంలోని టీఎన్‌జీఓ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాజెక్టు పరిధిలో పొలాలకు సాగునీరు అందించడానికి మల్లన్నసాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు బస్వాపురం ప్రాజెక్టుకు తేవాలన్నారు. జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కోరారు. బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయిస్తే ముంపునకు గురవుతున్న బీఎన్.తిమ్మాపురం, లప్పనాయక్‌తండా, చౌకులతండా ప్రజల ఇండ్లకు, భూములకు పరిహారంతో పాటు నూతన గ్రామాల నిర్మాణం పూర్తవుతుందన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని ఎమ్మెల్యేలు నిధులు తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని కోరారు.

సమావేశంలో బీఎస్‌పీ రాష్ట్ర నాయకుడు బట్టు రాంచంద్రయ్య, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, నాయకులు దయ్యాల నర్సింహ, కస్తూరి పాండు, కొండ స్వామి, ఎదునూరి మల్లేశం, ఎడ్ల దర్శన్‌రెడ్డి, మాయ కృష్ణ, కొండ అశోక్, పల్లెర్ల అంజయ్య పాల్గొన్నారు.

## 'మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ హేయమైన చర్య'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పరమేశ్

తుర్కపల్లి, మార్చి 17 : శాసనసభ సమావేశాల నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిని మరిచి మాట్లాడిన చిల్లర మాటలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు పాతాళానికి తొక్కుతారని అన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు చిల్లర మాటలు మానుకోకపోతే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ గిడ్డె కరుణాకర్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు రాధాకృష్ణ, మోతీరాం, కనకయ్య, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఐ రజనీకర్‌కు ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టులు

ఆలేరు టౌన్, మార్చి 17 : పట్టణంలోని జర్నలిస్టులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేశ్, బస్వరాజు అనిల్‌పై చర్యలు తీసుకోవాలని ఆలేరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఐ కె.రజనీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. వారిపై చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు మొరిగాడి మహేశ్, జూకంటి అనిల్, ఖుర్షీద్‌పాషా, ఎర్ర జాన్సన్, షానూర్‌బాబా, సిద్దులు, భానుప్రసాద్, మల్లయ్య, రవి, శ్రీధర్, రమేశ్, శివకుమార్, సాయికుమార్, విశ్వనాథంగౌడ్, సంపత్‌గౌడ్, మహేందర్, మధు, స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీను, సిద్ధార్థ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ

అడ్డగూడూరు : తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాదగిరిగుట్ట, మార్చి 17 : ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్‌మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసీల్దార్ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు లేకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడంతో మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, నాయకులు గోపి నాగరాజు, వద్దిగళ్ల రాజు, సిద్దు, ఆకారపు శ్రీశైలం, గోపీకృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

### అడ్డగూడూరులో నిరాహార దీక్ష

అడ్డగూడూరు : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ మాదిగలకు 11శాతం రిజర్వేషన్ కల్పించి నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సూరారం రాజు, నాయకులు గూడెపు పాండు, పరమేశ్, నరేశ్, సతీశ్, రవి, అయోధ్య, నరేందర్, అబ్బులు, యాదగిరి, బాబూరావు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

### డిప్యూటీ తాసీల్దార్‌కు వినతి

ఆత్మకూరు(ఎం) : ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్‌కు వినతినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం ద్వారా మాదిగలు, మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ భిక్షపతి, నాయకులు చంద్రయ్య, అనిల్, పవన్‌కుమార్, స్వామి, కుమార్, శివ పాల్గొన్నారు.

## ప్రకాశ్‌రాయుడికి కంచర్ల రామకృష్ణారెడ్డి పరామర్శ

మోత్కూరులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రకాశ్‌రాయుడిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు, మార్చి 17 : కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వల ప్రకాశ్‌రాయుడిని మున్సిపాలిటీలోని ఆయన నివాసంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్, నాయకులు బండెల శ్రీను, యశ్వంత్‌చారి పాల్గొన్నారు.

## వల్లభ మిల్క్ డెయిరీలో పీసీబీ అధికారుల తనిఖీ

వల్లభ మిల్క్ డెయిరీలో తనిఖీలు నిర్వహిస్తున్న పీసీబీ అధికారులు

చౌటుప్పల్ రూరల్, మార్చి 17 : మండలంలోని తూప్రాన్‌పేట గ్రామ పరిధిలోని వల్లభ మిల్క్ డెయిరీ నుంచి వ్యర్థ రసాయనాలు బయటకు వస్తున్నాయని గ్రామస్తులు సోమవారం పరిశ్రమ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం, గ్రామస్తుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పరిశ్రమ వ్యర్థ రసాయనాలతో పరిసర ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతుందని, పరిశ్రమపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. స్పందించిన పీసీబీ అధికారులు డెయిరీలో తనిఖీలు నిర్వహించారు. పరిశ్రమ పరిసర ప్రాంతాలను పరిశీలించి నీటి నమూనాలు సేకరించారు.

## కెమిక్ లైఫ్ సైన్సెస్ కంపెనీ ఎదుట కార్మికుల ధర్నా

కెమిక్ లైఫ్ సైన్సెస్ కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

భూదాన్ పోచంపల్లి, మార్చి 17 : మండలంలోని దోతిగూడెం గ్రామ శివారులో గల కెమిక్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొంత మంది సీనియర్ ఉద్యోగులకు 17నెలలుగా, కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. 2023 ఫిబ్రవరి నుంచి పీఎఫ్ జమ చేయలేదని తెలిపారు. వేతనాల విషయమై లేబర్ కమిషనర్